News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :234 | ఖమ్మం | శనివారం అక్టోబర్ 4, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad



# దసరా వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి


- కొండారెడ్డిపల్లి, కొడంగల్‌లలో సందడి
- కొండారెడ్డిపల్లిలో జమ్మిచెట్టు వద్ద మనవడితో కలిసి పూజలు చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి

సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లితోపాటు కొడంగల్‌లో నిర్వహించిన దసరా వేడుకల్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. సతీమణి గీతారెడ్డి, అల్లుడు సత్యనారాయణరెడ్డి, కుమార్తె నైమిషారెడ్డి, మనవడు రిహాన్ష్‌రెడ్డితో కలిసి సీఎం హెలికాప్టర్‌లో గురువారం మధ్యాహ్నం కొండారెడ్డిపల్లికి చేరుకున్నారు. హెలిప్యాడ్ వద్ద అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ, గ్రామ యువత, మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు పువ్వులు చల్లుతూ.. గజమాలతో స్వాగతం పలికారు. ఇంటికి చేరుకున్న సీఎం సాయంత్రం మేళతాలాల మధ్య కోటమైసమ్మ ఆలయం వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు. అనంతరం స్థానికులతో కలిసి గ్రామ శివారున ఉన్న జమ్మిచెట్టు వద్దకు కాలినడకన

వివరాలు 2లో..

## గతేడాదితో పోలిస్తే 76% హైక్

- 3 రోజుల్లో 6 లక్షల 71 వేల కేసుల లిక్కర్ సేల్
- 7 లక్షల 22 వేల కేసుల బీరు అమ్మకం
- సెప్టెంబర్ లో రూ.3,048 కోట్ల లిక్కర్ సేల్స్



హైదరాబాద్ : దసరా పండుగకు రూ. 698 కోట్లు లిక్కర్ వ్యాపారం జరిగింది. ఈ సారి దసరా పండుగ గాంధీ జయంతి ఒకే రోజు వచ్చినా... ప్రభుత్వం ఒక రోజు మద్యం విక్రయాలపై నిషేధం విధించినా. అమ్మకాల్లో మాత్రం ఎక్కడా తేడా రాలేదు. గ్లాసుల గలగల వినిపించింది. గత నెల29, 30, అక్టోబర్ 1 తేదీల్లో రూ. 698.33 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్టు ఆబ్కారీ లెక్కలు చెబుతున్నాయి. ఇది గత ఏడాదితో పోల్చిదే 76% ఎక్కువ కావడం విశేషం. సెప్టెంబర్ నెలలో 3048.51 వేల కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. గత నెల 29న 278 కోట్ల 66 లక్షలు, 30న 333.44 కోట్ల మద్యం సేల్ అయినట్టు తెలుస్తోంది.

### మటన్ షాపులు ఓపెన్

గాంధీ జయంతి సందర్భంగా మటన్, చికెన్ షాపులు మూసివేయాలని ప్రభుత్వం ఆదేశించినప్పటికీ ఆ నిబంధన ఎక్కడా అమలు కాలేదు. చాలా చోట్ల మటన్ షాపులు డైరెక్టుగా ఓపెన్ ఉన్నాయి. హైదరాబాద్ లో ని ప్రధాన ప్రాంతాల్లోనూ మటన్ విక్రయాలు సాగాయి. దీంతో ఈ దసరా చుక్క ముక్కతో ఎప్పటిలాగే కొనసాగింది.

# తెలంగాణలో మద్యం అమ్మకాల రికార్డు..

## దసరా లిక్కర్ లెక్క రూ. 698 కోట్లు

దసరాకు ముందు రోజైన ఒకటో తారీఖు రోజున 47 కోట్ల 79 లక్షల వ్యాపారం జరిగింది. ఈ మూడు రోజుల్లో 6 లక్షల 71 వేల కేసుల లిక్కర్ సేల్ అయినట్టు ఎక్సైజ్ శాఖ రికార్డులు చెబుతున్నాయి. 7 లక్షల 22 వేల కేసుల బీర్లు సైతం అమ్ముడు పోయాయి. గత ఏడాది ఇదే సమయంలో ద
మూడు రోజుల్లో 530 కోట్ల లిక్కర్ వ్యాపారం జరిగింది. ఈ ఏడాది దసరా కు ఈ మూడు రోజుల్లో 698 కోట్ల 33 లక్షల లిక్కర్ సేల్స్ జరగడం గమనార్హం. మొత్తంగా గత ఏడాదితో పోల్చితే 76% పెరిగిన మద్యం అమ్మకాలు జరిగాయి. సెప్టెంబర్ నెల రోజులతోపాటు అక్టోబర్ నెలలోని 1,2 తారీఖుల్లో కలిపి 3096 కోట్ల 30 లక్షల లిక్కర్ వ్యాపారం సాగింది.

## ట్రంప్ కు పుతిన్ భారీ షాక్..! భారత్ కు మరో బంపర్ ఆఫర్..!



రష్యా : రష్యా చమురు కొనుగోలు చేస్తూ ఉక్రెయిన్ యుద్ధానికి పరోక్షంగా ఆజ్యం పోస్తున్నామనే కారణంతో భారత్ పై 50 శాతం సుంకాలు విధించి ట్రంప్ కు ఇవాళ వ్లాదిమిర్ పుతిన్ భారీ షాక్ ఇచ్చారు. ఇప్పటికే రష్యా చమురు కొనుగోళ్లు భారత్ పై రకరకాలుగా ఒత్తిడి పెంచుతున్న ట్రంప్ కు షాకిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. దీంతో అటు అమెరికాకు షాక్ తగలనుండగా ఇటు భారత్ కు ఊరట లభించబోతోంది. అమెరికా విధిస్తున్న సుంకాల కారణంగా భారత్ కు జరుగుతున్న నష్టాన్ని భర్తీ చేసేందుకు రష్యా అధినేత పుతిన్ ముందుకొచ్చారు. అమెరికా సుంకాల నష్టాన్ని భర్తీ చేసే స్థాయిలో ముడి చమురు ఎగుమతి చేయడంతో పాటు అదనంగా భారత్ నుంచి

వివరాలు 2లో..

## హేతుబద్ధమైన హామీలే ఇవ్వాలి




రాజకీయ పార్టీలు, అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా రూపొందించే ప్రణాళిక(మ్యానిఫెస్టో)లో నెరవేర్చగల, హేతుబద్ధమైన హామీలనే పొందుపర్చాలని రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దేశించింది. హామీలను నెరవేర్చడానికి అవసరమైన ఆర్థిక వనరులను సమకూర్చుకునే మార్గాలను కూడా విస్తృతంగా సూచించాలని స్పష్టంచేసింది. ఓటర్లపై అనవసర ప్రభావాన్ని చూపే వాగ్దానాలను నివారించాలంది. తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018 అనుసరించి స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా పార్టీలు, అభ్యర్థులు ప్రణాళికల విడుదల సందర్భంగా పాటించాల్సిన మార్గదర్శకాలను సంఘం నిర్దేశించింది.


వివరాలు 2లో..

## అత్యంత గోప్యంగా విజయ్ దేవరకొండ-రష్మిక నిశ్చితార్థం..?

- రహస్యంగా నిశ్చితార్థం చేసుకున్న విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న
- దసరా పండుగనాడు ప్రైవేట్‌గా జరిగిన వేడుక
- ఏళ్లుగా సాగుతున్న ప్రేమ ప్రయాణానికి ముందడుగు
- ఇరు కుటుంబాల సమక్షంలో ఉంగరాలు మార్పు
- వచ్చే ఏడాది పెళ్లికి సిద్ధమవుతున్న జంట
- త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం

టాలీవుడ్‌లో ఎప్పటినుంచో చక్కర్లు కొడుతున్న ప్రేమ ప్రచా రానికి యంగ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ, నేషనల్ క్రష్ రష్మిక మందన్న తెరదించారు. తమ మధ్య ఉన్నది కేవలం స్నేహం మాత్రమే కాదని స్పష్టం చేస్తూ, ఈ జంట ఒకరికొ కరు ఉంగరాలు మార్చుకు న్నారు. దసరా పండుగను పురస్కరిం చుకుని అత్యంత రహస్యంగా, కేవలం ఇరు కుటుంబ సభ్యులు, కొద్దిమంది సన్నిహితుల సమక్షంలో

వివరాలు 2లో..



## రక్షణ శాఖ భూములు.. రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక విజ్ఞప్తి

- రక్షణ శాఖ భూములను అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని మెమోరాండం
- తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్నాయన్న పొన్నం ప్రభాకర్
- కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు త్వరగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్న పొన్నం




ప్రజా ప్రయోజనాల దృష్ట్యా హైదరాబాద్ నగరంలోని కొన్ని రక్షణ శాఖ భూములను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించే ప్రక్రియను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర మంత్రి

వివరాలు 2లో..

## ఇక ఉద్యోగ ప్రకటనలకు కసరత్తు

### కొన్ని విభాగాల నుంచి ప్రతిపాదనల స్వీకరణ

### ఖాళీలతో ఉద్యోగ క్యాలెండర్ అమలుకు కార్యాచరణ



: రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో భాగంగా ఇప్పటికే వెలువడిన నోటిఫికేషన్ల నియామక ప్రక్రియ దాదాపు పూర్తయింది. గ్రూప్-3 తుది నియామకాలు మినహా.. తొలి గ్రూప్-1తోపాటు గ్రూప్-2 ఎంపిక ఫలితాలు వెలువడ్డాయి. దీంతో టీజీపీఎస్సీ, గురుకుల, పోలీసు నియామక బోర్డులు కొత్త ఉద్యోగాల భర్తీకి వీలుగా సంబంధిత విభాగాల నుంచి ప్రతిపాదనలు తీసుకునేందుకు అవసరమైన పరిపాలన ప్రక్రియను ప్రారంభించాయి. ఉద్యోగ ప్రకటనలకు కీలకమైన ఎస్సీ వర్గీకరణ పూర్తికావడం, పెండింగ్ నియామకాలన్నీ ముగియడంతో సంబంధిత విభాగాలు వర్గీకరణ రోస్టర్ ప్రకారం

వివరాలు 2లో..

## అలయ్ బలయ్ తో దసరా జోష్ రెండు, మూడు రోజులు ఉంటుంది



- నాంపల్లిలో అలయ్ బలయ్.. హాజరైన వెంకయ్య, కోమటిరెడ్డి, నాగార్జున, సుజనా చౌదరి
- దత్తాత్రేయ కుమార్తె విజయలక్ష్మి ఆధ్వర్యంలో అలయ్ బలయ్
- హాజరైన తెలంగాణ గవర్నర్, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు
- అందరం కలిసి ఉండాలనేదే అలయ్ బలయ్ ఉద్దేశమన్న వెంకయ్యనాయుడు

హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో బీజేపీ సీనియర్ నేత, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆధ్వర్యంలో దసరా అలయ్-బలయ్ ఘనంగా జరుగుతోంది. ఈ కార్యక్రమంలో మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, కేంద్రమంత్రి అర్జున్, తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహా ఇరు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖులు, వేల సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి వచ్చే అతిథుల కోసం తెలంగాణ తీరొక్క వంటలు సిద్ధం చేశారు నిర్వాహకులు. ఈ క్రమంలో మంత్రి కోమటిరెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. మాజీ గవర్నర్ దత్తేత్రేయ నిర్వహించే అలయ్ బలయ్ తో దసరా పండగ రెండు మూడు రోజులు జరుపుకున్నట్లు ఉంటుందని అన్నారు.

వివరాలు 2లో..

## అదే జరిగితే పాకిస్తాన్ ను ప్రపంచపటంలో లేకుండా చేస్తాం

- రాజస్థాన్‌లో ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పర్యటన
- ఉగ్రవాదం ఆపకుంటే పాక్‌ను తుడిచిపెడతామన్న సైన్యాధిపతి
- గతంలోలా ఈసారి సంయమనం చూపబోమని స్పష్టీకరణ
- పాకిస్థాన్ ఉనికిపైనే ఆలోచించేలా చర్యలు ఉంటాయని హెచ్చరిక
- ఎలాంటి పరిస్థితికైనా సైనికులు సిద్ధంగా ఉండాలని పిలుపు

వివరాలు 2లో..



## ఆ లోగా యుద్ధం ముగించకుంటే మీకు నరకమే!

### హమాస్‌కు డొనాల్డ్ ట్రంప్ డెడ్‌లైన్



- తన ప్రణాళికను అంగీకరిస్తూ హమాస్ సంతకం చేయాలన్న ట్రంప్
- ఆదివారం సాయంత్రం 6 గంటల్లోగా ఒప్పందం కుదుర్చుకోవాలని హెచ్చరిక
- లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయన్న ట్రంప్

వివరాలు 2లో..

## రక్షణ శాఖ భూములు.. రాజ్‌నాథ్ సింగ్‌కు తెలంగాణ ప్రభుత్వం కీలక విజ్ఞప్తి

మొదటి పేజీ తరువాయి

రాజ్‌నాథ్ సింగ్‌ను అభ్యర్థించింది. ఒక కార్యక్రమానికి హాజరయ్యేందుకు హైదరాబాద్ వచ్చిన రాజ్‌నాథ్ సింగ్‌కు హైదరాబాద్ ఇన్‌ఛార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. సంబంధిత అంశాలపై ఆయన ఒక మెమోరాండం సమర్పించారు.

జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్ సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేశారు. అదేవిధంగా, కంటోన్మెంట్ నుంచి తెలంగాణ ప్రభుత్వానికి రావాల్సిన సుమారు రూ. 1000 కోట్ల యూజర్ ఛార్జీలు పెండింగ్‌లో ఉన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఈ బకాయిలను సకాలంలో విడుదల చేయడం ద్వారా రక్షణ శాఖ పరిధిలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి ప్రోత్సాహకంగా ఉంటుందని ఆయన అన్నారు.సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డుకు సాధ్యమైనంత త్వరగా ఎన్నికలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నికలు జరగకపోవడంతో ప్రజాస్వామ్య పాలన మరియు స్థానిక ప్రాతినిధ్యం దృష్ట్యా ఈ ఎన్నికలను త్వరగా నిర్వహించాలని రాజ్‌నాథ్ సింగ్‌కు అందజేసిన వినతి పత్రంలో పొన్నం ప్రభాకర్ కోరారు. వినతి పత్రాన్ని పరిశీలించి కేంద్ర మంత్రి తగు నిర్ణయం తీసుకుంటారని పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు.గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్టు కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.గత నెలలో ఢిల్లీలో రక్షణ మంత్రితో జరిగిన సమావేశంలో, ప్రతిష్ఠాత్మక గాంధీ సరోవర్ ప్రాజెక్ట్ కోసం హైదరాబాద్‌లోని 98.20 ఎకరాల రక్షణ భూమిని రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మూసీ, ఈసా నదుల సంగమం వద్ద గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రణాళికలను ముఖ్యమంత్రి ఆ సమయంలో కేంద్ర మంత్రికి వివరించారు.

## దసరా వేడుకల్లో సీఎం రేవంత్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

చేరుకున్నారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. గ్రామస్థులను కలవడానికి ఏర్పాటు చేసిన వేదిక వద్దకు చేరుకున్నారు. యువకులు, మహిళలు, చిన్నారులను సీఎం ఆత్మీయంగా పలకరించారు. గ్రామాభివృద్ధి పనులు పూర్తయ్యాయా..? అని అడిగి తెలుసుకున్నారు. రాత్రి కొండారెడ్డిపల్లి నుంచి కొడంగల్‌కు చేరుకుని అక్కడే బస చేశారు.

శుక్రవారం కొడంగల్‌లో సీఎంను కలిసి దసరా శుభాకాంక్షలు చెబుతున్న కార్యకర్తలు, అభిమానులు. చిత్రంలో ఎమ్మెల్యేలు మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి

**శుభాకాంక్షల వెల్లువ...**

శుక్రవారం ఉదయం నుంచే పెద్దఎత్తున అభిమానులు, కార్యకర్తలు కొడంగల్‌లోని సీఎం ఇంటి వద్దకు చేరుకున్నారు. అక్కడ ఏర్పాటు చేసిన వేదిక వద్దకు వచ్చిన సీఎం.. అభిమానులు, కార్యకర్తలతో కరచాలనం చేస్తూ ఆప్యాయంగా పలకరించారు. ఆయనకు వారు జమ్మి ఆకులు అందించి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఓపిగ్గా.. అందరితో దాదాపు రెండు గంటల పాటు ఫొటోలు దిగారు. వక్ఫ్ కమిటీ సభ్యుడు యూసఫ్ ఆహ్వానం మేరకు ఆయన ఇంటికి వెళ్లిన సీఎం.. ఎమ్మెల్యేలు రామ్మోహన్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి తదితరులతో కలిసి భోజనం చేశారు. అనంతరం హైదరాబాద్‌కు తిరుగు పయనమయ్యారు. ఫంక్షన్ హాల్‌లో, సీఎం ఇంటి వద్ద దాదాపు నాలుగు వేల మందికి భోజన ఏర్పాట్లు చేశారు.

**బాపూఘాట్‌లో గాంధీజీకి నివాళి**

జాతిపిత గాంధీజీ జయంతిని గురువారం లంగర్‌హౌస్ బాపూఘాట్‌లో ఘనంగా నిర్వహించారు. ఘాట్‌లోని బాపూజీ స్మారకం వద్ద గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళి అర్పించారు. అనంతరం ధ్యానమందిరంలో జరిగిన సర్వమత ప్రార్థనల్లో పాల్గొన్నారు. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఎమ్మెల్యే కాలె యాదయ్య, ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, సీఎస్ రామకృష్ణారావు, డీజీపీ శివధర్‌రెడ్డి, నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ తదితరులు పాల్గొన్నారు.

## హేతుబద్ధమైన హామీలే ఇవ్వాలి

మొదటి పేజీ తరువాయి

రాజ్యాంగం నిర్దేశించిన రాష్ట్ర విధాన నిర్దేశక సూత్రాల్లో భాగంగా సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై హామీలను ఇవ్వొచ్చు.

వాగ్దానాల తర్కం, అమలు, విశ్వసనీయత, ఆర్థిక స్తోమతలను ప్రణాళిక ప్రతిబింబించాలి.

రాజ్యాంగ ఆదర్శాలకు విరుద్ధమైన, ప్రవర్తనా నియమావళిలోని ఇతర నిబంధనలకు వ్యతిరేకంగా ఉండే హామీలు ఉండొద్దు. ఎన్నికల ప్రక్రియ స్వచ్ఛతకు భంగం కలిగించేలా, ఓటు హక్కు వినియోగంలో ఓటర్లపై ప్రభావాన్ని చూపేలా హామీలు చేయకూడదు.

ఎన్నికల ఏ దశలో అయినా ప్రణాళికను విడుదల చేయొచ్చు. పోలింగ్ ముగియడానికి రెండు రోజుల ముందు మాత్రం నిషేధం.

**ఏజెంట్లుగా వారిని నియమించొద్దు**

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటర్లపై అనుచిత ప్రభావాన్ని నివారించడానికి అధికార, రాజకీయ హోదాలు ఉన్నవారిని పోలింగ్, కౌంటింగ్ ఏజెంట్లుగా నియమించొద్దని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, డిప్యూటీ మేయర్లు, పురపాలిక, జిల్లా ప్రజాపరిషత్, మండల ప్రజాపరిషత్, జాతీయ, రాష్ట్ర, జిల్లా సహకార సంస్థల ఛైర్‌పర్సన్లు, వైస్ ఛైర్‌పర్సన్లు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లు తదితరులను ఏజెంట్లుగా పెట్టొద్దని తెలిపింది.

## అలయ్ బలయ్ తో దసరా జోష్ రెండు, మూడు రోజులు ఉంటుంది

మొదటి పేజీ తరువాయి

ఎన్నో ఏళ్లుగా అలయ్ బలయ్ నిర్వహిస్తున్న దత్తాత్రేయ ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని అన్నారు. దత్తాత్రేయ వారసత్వంతో అలయ్ బలయ్ నిర్వహిస్తున్న విజయలక్ష్మికి మంచి జరగాలని దేవుడిని కోరుకుంటున్నానాని అన్నారు వంకట్ రెడ్డి.దసరా మరుసటిరోజు అయినప్పటికీ ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో జనం వచ్చారంటే దత్తాత్రేయపై జనానికి ఎంత అభిమానం ఉందో అర్థమవుతుందని అన్నారు మంత్రి వెంకట్ రెడ్డి.

**మేజర్ జనరల్ అజయ్ మిశ్రా మాట్లాడుతూ:**

ఆపరేషన్ సిందూర్ పాకిస్థాన్ కు తగిన గుణపాఠం చెప్పిందని అన్నారు. ఇక చాలు.. మీ న్యూక్లియర్ బెదిరింపులకు భారత్ భయపడదని పాకిస్థాన్ కు వార్నింగ్ ఇచ్చారు అజయ్ మిశ్రా. ఆపరేషన్ సిందూర్ విజయం యావత్ భారతదేశం విజయమని అన్నారు. ప్రధాని మోదీ టెర్రరిజం పై ఉక్కు పాదం మోపుతున్నారని అన్నారు అజయ్ మిశ్రా.

**హీరో నాగార్జున మాట్లాడుతూ..**

దత్తాత్రేయ 2005 నుండి అలయ్ బలయ్ కార్యక్రమం నిర్వహిస్తున్నారని.. రాజకీయాలకు అతీతంగా అలయ్ బలయ్ నిర్వహించడం చాలా సతోషమని అన్నారు నాగార్జున. ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని.. ఇలాంటి కార్యక్రమాలు కాన్ఫిడెన్స్ ని ఇస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం మనందరం ఒకటే అని చాటి చెపుతుందని.. ఈ కార్యక్రమానికి తనను ఆహ్వానించినందుకు దత్తాత్రేయ, విజయలక్ష్మిలకు కృతజ్ఞతలని అన్నారు నాగార్జున.

**సినీ నటుడు బ్రహ్మానందం మాట్లాడుతూ..**

ఒకరినొకరు ఆలింగనం చేసుకోవడం అలయ్ బలయ్ అని.. ఇదే మన పూర్వీకుల కాలం సంస్కృతి అని అన్నారు. శ్రీరాముడు ఆంజనేయుని ఆత్మీయంగా ఆలింగనం చేసుకునే నుండి ఈ సంస్కృతి ఉందని అన్నారు బ్రహ్మానందం. నేటి సమాజానికి ఈ కార్యక్రమం ద్వారా ఆత్మీయత.. ఆప్యాయతలు తెలిసి వస్తాయని అన్నారు బ్రహ్మానందం.ఇంత మంచి కార్యక్రమంలో పాల్గొనడం చాలా ఆనందంగా ఉందని అన్నారు

## అదే జరిగితే పాకిస్తాన్ ను ప్రపంచపటంలో లేకుండా చేస్తాం

రాజస్థాన్ : గుజరాత్ సమీపం లోని వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన సర్ క్రీక్ ప్రాంతంలో పాకిస్తాన్ సైనిక స్థాపనను బలపరిచినట్లు భారత అధికారులు పేర్కొన్నారు. సరిహద్దు క్రాస్-బోర్డర్ ఉగ్రవాదాన్ని పాకిస్తాన్ కొనసాగిస్తే, దాని భౌగోళిక, చారిత్రక స్థానం ప్రమాదంలో పడవచ్చని భారత ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది తీవ్రంగా హెచ్చరించారు. రాజస్థాన్ లోని అనూప్‌గఢ్‌లో ఉన్న ఆర్మీ పోస్టును సందర్శించిన అనంతరం ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు దేశీయంగా, అంతర్జాతీయంగా చర్చనీయాంశంగా మారాయి. గతంలో భారత్ చూపించిన సహనం ఆపరేషన్ సిందూర్ 1.0 సమయంలో చూపిన నిబద్ధత మళ్ళీ పునరావృతం కాకపోవచ్చు. పాక్ మరోసారి రెచ్చగొడితే, భారత్ సిందూర్ 2.0 వంటి వేగవంతమైన, నిర్ణయాత్మక ప్రతిచర్యకు సిద్ధంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. సైనిక సన్నద్ధత పై దృష్టి ప్రముఖ సైనిక నేతల సందేశం చాలా స్పష్టంగా ఉంది అతిశయవాదానికి శిక్షారోహణ ఇవ్వబడదు. సైనికులు ఏ పరిస్థితికైనా సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ప్రస్తుతం సేన దృష్టి అంతా ఆచరణాత్మక సిద్ధత, నిఘా శక్తిని పెంచుకోవడం తక్షణ స్పందన సామర్థ్యాన్ని మెరుగు పర్చుకోవడం పైనే ఉందని ఆర్మీ చీఫ్ పేర్కొన్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి వ్యూహాత్మక హెచ్చరిక కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ కూడా అంతకు ముందే పాక్‌కు వ్యూహాత్మక హెచ్చరికలు జారీ చేసింది. గుజరాత్ సమీపం లోని వ్యూహాత్మక ప్రాధాన్యత కలిగిన సర్ క్రీక్ ప్రాంతంలో పాకిస్తాన్ సైనిక స్థాపనను బలపరిచినట్లు భారత అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కూడా విదేశీ దాడుల గురించి పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరిక ఇచ్చారు. అవసరమైతే చరిత్రను, భూగోళ పరిస్థితులను మార్చే దృష్టిలో తగిన చర్యలు తీసుకోబోతామని ఆయన పేర్కొన్నారు. రాజకీయ-దౌత్య మార్గాలు తెరిచే ఉన్నాయి సైనికపరమైన హెచ్చరికలు ఒకవైపు ఉన్నప్పటికీ, యుద్ధానికి దారితీసే చర్యలకు ముందు రాజకీయ-దౌత్య పథకాలు కూడా కొనసాగుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. తీవ్ర పరిణామాలు రావడానికి ముందు సమస్య పరిష్కార మార్గాల పై అంతర్జాతీయ మాధ్యమాలు, దౌత్య మార్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. ం

అయినప్పటికీ, ఉద్రిక్తత కొనసాగితే సైనిక ప్రతిస్పందన ఏ క్షణంలోనైనా జరగవచ్చని గమనించాలి. జనరల్ ద్వివేది వ్యాఖ్యలు దేశానికి ఒక బలమైన సందేశాన్ని పంపాయి. పాకిస్తాన్ సరిహద్దు ఉగ్రవాదాన్ని ఆపకపోతే, భారత్ తన జాతీయ ప్రయోజనాల మేరకు మరింత నిర్ణయాత్మక చర్యలకు సిద్ధంగా ఉంది. దీనికి అంతర్జాతీయ మద్దతుతో పాటు వ్యూహాత్మక సంభాషణ కీలకమని నిపుణులు సూచిస్తున్నారు.

## అత్యంత గోప్యంగా విజయ్ దేవరకొండ-రష్మిక నిశ్చితార్థం..?

మొదటి పేజీ తరువాయి

వీరి నిశ్చితార్థ వేడుక జరిగినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.'గీత గోవిందం' సినిమాతో వెండితెరపై మ్యాజిక్ చేసిన ఈ జంట, ఆ సినిమా షూటింగ్ సమయంలోనే మంచి స్నేహితులయ్యారు. ఆ తర్వాత 'డియర్ కామ్రేడ్'తో వీరి మధ్య బంధం మరింత బలపడి ప్రేమగా మారింది. అప్పటి నుంచి వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ ఎన్నో వార్తలు వచ్చాయి. విహారయాత్రలకు కలిసి వెళ్లడం, ఒకే రకమైన దుస్తుల్లో కనిపించడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. అయితే, తమ రిలేషన్‌షిప్‌పై వస్తున్న వార్తలపై ఇద్దరూ ఎప్పుడూ నేరుగా స్పందించలేదు. మీడియా ప్రశ్నలకు చాలా తెలివిగా సమాధానం ఇస్తూ వచ్చారు.

అయితే, ఇటీవల పరోక్షంగా తమ బంధంపై సంకేతాలిస్తున్న ఈ జంట, ఇప్పుడు ఏకంగా నిశ్చితార్థంతో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇరు కుటుంబాల పూర్తి అంగీకారంతో ఈ వేడుకను చాలా ప్రైవేట్‌గా నిర్వహించారు. వచ్చే ఏడాది వీరి వివాహాన్ని ఘనంగా జరిపించేందుకు కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలుస్తోంది. త్వరలోనే ఈ శుభవార్తను విజయ్,ం

రష్మిక అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని భావిస్తున్నారు.ఇక కెరీర్ పరంగా కూడా ఇద్దరూ ఫుల్ జోష్‌లో ఉన్నారు. 'పుష్ప 2', 'ఛావా' చిత్రాలతో రష్మిక భారీ విజయాలు అందుకోగా, విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్డమ్' సినిమా కూడా ఇటీవలే విడుదలై మంచి విజయం సాధించింది. ఇప్పుడు వీరిద్దరూ వ్యక్తిగత జీవితంలోనూ ఒక్కటి కాబోతుండటంతో అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఆ లోగా యుద్ధం ముగించకుంటే మీకు నరకమే!

యుద్ధాన్ని ముగించాలనే తన ప్రణాళికకు హమాస్ ఆమోదం తెలుపకుంటే తీవ్ర పరిణామాలుంటాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇజ్రాయెల్-హమాస్ యుద్ధానికి ముగింపు పలికే అంశంపై ఆయన డెడ్‌లైన్ విధించారు. ఆదివారం సాయంత్రం 6 గంటల్లోగా గాజా ప్రణాళికపై ఒక ఒప్పందానికి రావాలని ఆయన స్పష్టం చేశారు. లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరించారు.

డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహుతో కలిసి 20 సూత్రాల ఫార్ములాను ప్రతిపాదించారు. ఈ ఒప్పందం ప్రకారం, కుదిరిన 72 గంటల్లో బందీలందరినీ హమాస్ విడుదల చేయాలి. ప్రతిగా 250 మంది ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేయడంతో పాటు 1,700 మంది సాధారణ పౌరులను కూడా విడిచిపెట్టాలి.

అలాగే, గాజా పాలనలో హమాస్ పాత్ర ఉండకూడదని, వారి ఆయుధ వ్యవస్థలను, సొరంగాలను ధ్వంసం చేయాలని ఆయన అన్నారు. ట్రంప్ ప్రతిపాదనలకు ఇజ్రాయెల్ అంగీకరించగా, హమాస్ మాత్రం దీనిపై అధ్యయనం చేశాక నిర్ణయం తీసుకుంటామని తెలిపింది. ఇంతవరకు హమాస్ ఎటువంటి నిర్ణయం వెల్లడించకపోవడంతో ట్రంప్ తాజాగా తుది గడువు విధించారు.

## ట్రంప్ కు పుతిన్ భారీ షాక్..! భారత్ కు మరో బంపర్ ఆఫర్..!

వ్యవసాయ, వైద్య పరికరాల ఉత్పత్తుల దిగుమతులు పెంచాలని పుతిన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. భారత్ ను ఇది సార్వభౌమ దేశంగా మారుస్తుందని పుతిన్ పేర్కొన్నారు. వాణిజ్య అసమతుల్యతను తొలగించడానికి రష్యా భారతదేశం నుండి మరిన్ని వ్యవసాయ ఉత్పత్తులు, ఔషధాలను దిగుమతి చేసుకుంటామని పుతిన్ ఇవాళ ప్రకటించారు. రష్యా చమురు దిగుమతులు ఆపాలని భారతదేశం పై అమెరికా తెస్తున్న ఒత్తిడి పై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రధాని మోదీ ఎప్పటికీ అలాంటి నిర్ణయం తీసుకోరని పుతిన్ తేల్చేశారు. భారతదేశం మన ఇంధన సరఫరాలను నిరాకరిస్తే, అది కొంత నష్టాన్ని చవిచూస్తుంది. అయితే వాళ్లు అలాంటి నిర్ణయం తీసుకోరని తెలిపారు. భారత్ ప్రజలు తనను నమ్మాలని, మీరు రాజకీయ నాయకత్వం తీసుకునే నిర్ణయాలను నిశితంగా పరిశీలిస్తారని పుతిన్ తెలిపారు. ఎవరి ముందు ఎటువంటి అవమానాన్ని అనుమతించరన్నారు. అలాగే ప్రధాని మోదీ తనకు తెలుసని, ఆయన స్వయంగా ఇలాంటి చర్య ఎప్పటికీ తీసుకోరని వెల్లడించారు. భారత్-రష్యా బంధం ప్రత్యేకమైనదని పుతిన్ తెలిపారు. అలాగే ప్రధాని మోదీ తన స్నేహితుడు అని కూడా చెప్పుకొచ్చారు. ప్రధాని మోదీ ని సమతుల్య, తెలివైన జాతీయ దృక్పథం కలిగిన నాయకుడిగా అభివర్ణించారు. రష్యా నుండి చమురు దిగుమతులను నిలిపివేయాలని అమెరికా ఒత్తిడిని పట్టించుకోకుండా భారతదేశం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన ప్రశంసించారు.

## ఇక ఉద్యోగ ప్రకటనలకు కసరత్తు

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగ ఖాళీలను గుర్తిస్తున్నాయి. ఉద్యోగ క్యాలెండర్‌ను రూపొందించి, ఆ మేరకు నోటిఫికేషన్ల కోసం అవసరమైన ఆర్థికశాఖ అనుమతులు పొందేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నాయి. మరోవైపు ప్రభుత్వ విభాగాల్లో ఖాళీల గుర్తింపు, ఉద్యోగుల సర్దుబాటు, ఇప్పటికే ఆర్థికశాఖ అనుమతులు పొందిన పోస్టులపై ప్రభుత్వం నియమించిన కమిటీ వీటిని పరిశీలిస్తోంది.

**'బ్యాక్‌లాగ్'తో కలిపి...**

ఉద్యోగాల భర్తీలో భాగంగా ఇటీవల ప్రభుత్వం 60 వేలకుపైగా నియామకాలు పూర్తిచేసింది. ఇందులో పోలీస్, వైద్య, విద్యుత్, టీజీపీఎస్సీ నియామకాలు ఉన్నాయి. కొందరు ఒకటికన్నా ఎక్కువ పోస్టులకు ఎంపిక కావడం, వచ్చిన పోస్టు నచ్చక కొందరు చేరకపోవడంతో ఆయా పోస్టులు బ్యాక్‌లాగ్‌గా మారాయి. వీటితోపాటు కొత్తగా గుర్తించిన పోస్టులకు కలిపి ప్రభుత్వ విభాగాలు ప్రతిపాదనలు రూపొందిస్తున్నాయి. ఇటీవల నియామకాలు పూర్తయినవాటిలో బ్యాక్‌లాగ్ ఖాళీలు దాదాపు 4 వేలకుపైగా ఉండే అవకాశాలున్నాయి. ఒక్క గురుకుల నియామక బోర్డు పరిధిలోనే ఇవి దాదాపు 2 వేల వరకు ఉంటాయని అంచనా. ఇక గ్రూప్-4లోనూ కొన్ని ఖాళీగా ఉన్నాయి. గ్రూప్-1, గ్రూప్-2ల్లో కలిపి 80 పోస్టులు బ్యాక్‌లాగ్ కానున్నాయి. కాగా గ్రూప్-3 నియామకాలకు టీజీపీఎస్సీ వ్యూహాత్మకంగా వెళ్తోంది. గ్రూప్-1, 2 నియామకాలన్నీ పూర్తయిన తర్వాతే గ్రూప్-3 పరిశీలన చేయనుంది. కాగా గ్రూప్-2, గ్రూప్-3 నోటిఫికేషన్లలో రెండు పోస్టులకు ఎంపికైన అభ్యర్థులు దాదాపు 300 మంది వరకు ఉన్నట్లు సమాచారం.

**పోలీస్ విభాగంలో 12,452 పోస్టులు..**

ప్రభుత్వం ఇప్పటికే భారీసంఖ్యలో ఉద్యోగాలను గుర్తించింది. వీటిలో 20 వేల పోస్టులకు ఆర్థిక అనుమతులున్నాయి. జాబ్ క్యాలెండర్‌లో పేర్కొన్న కేటగిరీలవారీగా గ్రూప్స్, ఉపాధ్యాయ, పోలీస్, విద్యుత్, గురుకుల, వైద్య నియామకాలు చేపట్టేందుకు ప్రభుత్వం ఉద్యోగ ప్రకటనలు జారీ చేసేందుకు పరిపాలన ప్రక్రియ చేపట్టింది. ఆర్టీసీ, వైద్య విభాగాల పరిధిలో దాదాపు 10 వేల వరకు ఖాళీలు ఉంటాయని అంచనా. ఇప్పటికే ఆర్టీసీలో 1,743 డ్రైవర్లు,

శ్రామిక్ పోస్టులకు, వైద్య విభాగంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇతర పోస్టులు కలిపి దాదాపు 2,300 వరకు ఖాళీలకు నోటిఫికేషన్లు వచ్చాయి. ప్రభుత్వ విభాగాలు, విద్యుత్ సంస్థల్లోని ఇంజినీరింగ్ విభాగాల్లోనూ 2-3 వేల వరకు ఖాళీలున్నట్లు సమాచారం. అత్యధిక పోస్టులు పోలీస్ విభాగంలో ఉన్నట్లు తెలిసింది. ఎస్సై, కానిస్టేబుల్ స్థాయిలో 12,452 పోస్టులు భర్తీ చేయాల్సి ఉంది. సివిల్ విభాగంలో అత్యధికంగా 8,442 పోస్టులున్నాయి.

## తాసిల్దార్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకలు, పూలమాల వేసిన, డిప్యూటీ ఎమ్మార్వో శ్రీకాంత్





**అక్టోబర్ (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ తహసిల్దార్ కార్యాలయంలో గురువారం నాడు మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించి, చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన, చేగుంట డిప్యూటీ ఎమ్మార్వో శ్రీకాంత్, ఈ కార్యక్రమంలో మండల్ సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, రికార్డ్ అసిస్టెంట్ గాంధీ రాజు, జిపిఓ గోపాల్, శివకుమార్, రమేష్, నర్సింలు, చైన్మేన్ కృష్ణ, యాట పోచయ్య, కన్నె రాములు, తదితరులు పాల్గొన్నారు,

## రచ్చబండ దగ్గర జండా ఆవిష్కరణ చేసిన మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి ఉమా కృష్ణ.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబరు 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో మాజీ సర్పంచి బొడ్డుపల్లి ఉమా కృష్ణ పాల్గొని గాంధీ జయంతి నిర్వహించుకొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించిన తదనంతరం దసరా పండుగ సందర్భంగా రచ్చబండ దగ్గర జెండా ఆవిష్కరణ చేసినారు.




టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బొడ్డుపల్లి కృష్ణ గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించినారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## లింగరాజు పల్లి గ్రామంలో జమ్మి చెట్టు పూజకు బయలుదేరిన నాయకులు గ్రామ పెద్దలు.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ రెండు.**
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గ్రామ పురోహితులు బాలగోని నరసింహ మరియు గ్రామ పెద్దల సమక్షంలో జమ్మి చెట్టు దగ్గరికి బయలుదేరి ప్రత్యేక పూజలు నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు యువకులు పాల్గొన్నారు.

## లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.

**సికే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించినారు.
గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసిన మాజీ సర్పంచ్ బొడిగె మైసయ్య గౌడ్, మాజీ సర్పంచ్ గంధమల్ల దానయ్య గౌడ్,




గౌడ సంఘం మాజీ అధ్యక్షులు గంధ మల్ల గోపాల్ గౌడ్,,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగే లింగస్వామి పాల్గొని ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో గ్రామం నాయకులు పెద్దలు పాల్గొన్నారు.

## గంగాపురం గ్రామంలో దసరా సందర్భంగా రచ్చబండ దగ్గర జెండా ఆవిష్కరణ.

జెండా ఆవిష్కరణ చేసిన పెద్ద మేతరి దేశపాక కృష్ణస్వామి.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 2.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో గంగాపూర్ గ్రామంలో దసరా పండుగ సందర్భంగా శాంతి పంతులు శ్రవణ్ పంతులు ఆధ్వర్యంలో దేశపాక కృష్ణస్వామి పెద్ద మేతరి జండా ఎగరవేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ నాయకులు పార్టీ లీడర్లు అందరు జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అమ్మవారి దయ అందరిపై ఉండాలి:ఏడవల్లి కృష్ణ

జయమ్మ కాలనీ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / పాల్వంచ ప్రతినిధి, (సాయి కౌశిక్)అక్టోబర్ 03,** కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ జయమ్మ కాలనీ నందు కొలువుతీరిన అమ్మవారి నవరాత్రులలో భాగంగా ఏర్పాట్ చేసిన అన్నదాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ. ఈ సందర్భంగా ఏడవల్లి మాట్లాడుతూ అమ్మవారి దయ ప్రతి ఒక్కరిపై ఉండాలని అందరి కుటుంబంలో సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఏడవల్లి అనంతరం అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు కమిటీ సభ్యులు ఏడవల్లి కృష్ణ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, సింధు తపస్వి,సుమన్,రాకేష్ తదితరులు పాల్గొన్నారు

## వీరనారి ఐలమ్మ రజక సంఘం లింగరాజపల్లి కమిటీ ఎన్నిక.

**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 3.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో రజక సంఘం కుటుంబ సభ్యులు పాల్గొని నూతనంగా వీరనారి ఐలమ్మ రజక సంఘం కమిటీ ఎన్నిక నిర్వహించుకున్నారు.వీరనారి ఐలమ్మ రజక సంఘం సమక్షంలో సంఘం అధ్యక్షులు కొత్తపల్లి దశరథ, ఉపాధ్యక్షులు గొలనుకొండ శ్రీను, శేఖర్ ప్రధాన కార్యదర్శి కల్లూరి నర్సింహా, కోశాధికారి గొలనుకొండ బాలయ్య, కార్యదర్శి గొలనుకొండ నరేష్, సలహాదారుడు కొత్తపల్లి నర్సింహా గార్లని సంఘం సభ్యులు



ఎన్నుకోవడం జరిగింది జై రజక.

## బునాదిగాని - చెరువులను పరిశీలించిన ఎమ్మెల్యే కుంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 3.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని బునాది గాని కాలువ ద్వారా నిండిన టేకుల సోమారం. పహిల్వాన్ పూర్.రెడ్లరేపాక. మూడు చెరువులను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కలలను సాకారం చేయడానికి. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని బునాది గాని కాలువ ద్వారా సాగునీటిని విడుదల చేసి చెరువులు నింపడం జరిగిందని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని అన్నారు ఆ చెరువుల వద్ద రైతులతో కలిసి పూజలో పాల్గొన్నారు మిగతా కాలువలు కూడా తొందరగా పూర్తి చేసి భువనగిరి నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ భుక్య భీమానాయక్ గుర్రం లక్ష్మారెడ్డి చేగురి మల్లేశం బద్దం సంజీవరెడ్డి మాజీ ఎంపీటీసీలు నోముల మల్లేష్ యాదవ్ వనగంటి రమేష్ బద్దం భాగ్యమ్మ బద్దం పవన్ కుమార్ రెడ్డి ఆయా గ్రామశాఖ అధ్యక్షులు దేశబోయిన బాలస్వామి యాదవ్.రేసు బుచ్చిరెడ్డి పల్లెపు శ్రీకాంత్ వన గంటి జహంగీర్ అంజయ్య రవీందర్ రెడ్డి సురేందర్ రెడ్డి దయాకర్ రెడ్డి మహేష్ రమేష్. రైతులు తదితరులు పాల్గొన్నారు

## రఘుపతిరెడ్డి సంతాప సభలో పాల్గొన్న. ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 3.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జక్క రఘుపతిరెడ్డి సంతాప సభను వలిగొండ మండల పరిధిలోని కంచనపల్లి గ్రామంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ గ్రామంలో అందరితో కలిసిమెలిసి ఉండి గ్రామానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు రేసు బుచ్చిరెడ్డి జక్క జంగారెడ్డి బద్దం భాస్కర్ రెడ్డి జక్క రవీందర్ రెడ్డి సత్యనారాయణ రెడ్డి తోట రేణుక బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు దేగల పాండు యాదవ్ మాజీ ఉపసర్పంచ్ జక్క రాజేందర్ కుమార్ రెడ్డి జక్క శంకర్ రెడ్డి కొముదెల్లి బాల్ రెడ్డి రఘుపతి రెడ్డి నారాయణరెడ్డి నరసింహారెడ్డి రాములు నరసింహ సుధాకర్ కుమార్ యాదయ్య అంజయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు పాల్గొన్నవారు .కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగె నరసింహ గౌడ్.







**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించినారు.
గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొడిగె నరసింహ గౌడ్ ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు అధిక సంఖ్యలో గాంధీజీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు నిర్వహించిన గ్రామపంచాయతీ సిబ్బంది.

గ్రామపంచాయతీ సిబ్బంది కలిమేర స్వామి చౌట మల్లేశం గౌడ్.




**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 2.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ సిబ్బంది కలిమేర స్వామి చౌట మల్లేశం గౌడ్ గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించినారు.

# పండగలు ఐకమత్యాని కి వేదికగా నిలవాలి - కూనంనేని.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 03,కొత్తగూడెం: పండగలు ఐకమత్యానికి వేదికగా నిలవాలని,అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ ఐకమత్యంతో జరుపుకోవాలని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం కొత్తగూడెం పట్టణంలోని పలు ఏరియాలలో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాలను ఎమ్మెల్యే కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై సందర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాదిగా వస్తున్న ఆచారాలను గౌరవిస్తూ పండుగలు, ఉత్సవాలు ఐకమత్యంతో జరుపుకొని మానవ సంబంధాలను మెరుగుపర్చాలని అన్నారు. ఉత్సవాల్లో పేద వర్గాలను భాగస్వామ్యం చేసి వారిలో సంతోషాన్ని నింపాలని కోరారు. ప్రజాస్వామ్య భారతదేశంలో కులమతాలకు అతీతంగా సోదరభావంతో పండుగలు జరుపుకోవడం మంచి పరిణామమని అన్నారు. ప్రజలు భక్తి మార్గాన్ని ఎంచుకోవడం వల్ల రాగద్వేషాలకు దూరంగా ఉంటారని, తద్వారా సమాజంలో శాంతి



నెలకొంటుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జములయ్య, వాసిరెడ్డి మురళి, ఎస్.కె.ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు వంగ వెంకట్, మునిగడప వెంకన్న, రమణమూర్తి,ఖయ్యూం, కమల్, మధు, తూముల శీను, మండలరాజు, పాటి మోహన్, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, మునిగడప పద్మ, భూక్య శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్ కుమార్, బి.సత్యనారాయణ చారి, దుర్గ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్పు ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య గారికి దసరా శు భాకాంక్షలు తెలియజేసిన ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్

ప్రభుత్వ విప్, శాసన సభ్యులు బీర్ల ఐలయ్య గారినీ కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన %ాదీజ% సెల్ మండల అధ్యక్షులు, బీర్ల ఫౌండేషన్ మండల ఇంచార్జి బత్తిని ఉప్పలయ్య గారి కుటుంబ సభ్యులు

## గాన కోకిల వడ్డెబోయిన లచ్చమ్మ జ్ఞాపకార్థం షీల్డ్ కుమారునికి అందజేత.




సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ మూడు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని కంచనపల్లి గ్రామంలో
పాటల గాన కోకి వడ్డెబోయిన లచ్చమ్మ గారి జ్ఞాపకార్థం షీల్డ్ ను. కుమారుడు వడ్డెబోయిన వెంకటేశం కి అందజేశారు. ఈ కార్యక్రమంలో యువసేన యూత్ సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

# కనబడుటలేదు



అక్టోబర్ 03 (సీ కే న్యూస్) చేగుంట: చేగుంట మండల కేంద్రానికి చెందిన, కడ మంచి సత్యమ్మ భర్త కడమంచి గోపాల్, సత్తమ్మ సెప్టెంబర్ 30 నాడు మనమరాల్ని చూడడానికి హైదరాబాద్ నీలాపూర్ ఆసుపత్రి వెళ్ళింది. అక్టోబర్ 01వ తారీఖు నాడు తిరిగి రాకపోవడంతో హైదరాబాద్ నీలాపూర్ ఆసుపత్రి నుంచి బయటకు వెళ్లినట్లు సీసీ కెమెరాల్లో కనబడింది కానీ తిరిగి చేగుంటకు రాకపోవడంతో ఈ విషయనీ గమనించి భర్త గోపాల్ చేగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## మాల అధ్యక్షునిగా రెండవసారి ఎన్నికైన వంగపల్లి పాల్గుణ

పెద్దమాలగా వంగపల్లి యాదయ్య



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్

మన గ్రామంలో మాల కుటుంబ సభ్యులు అధ్యక్షుని ఎన్నుకోవడం జరిగింది. అందరూ కలిసి రెండోసారిగా .. వంగపల్లి పాల్గుణ %ం/శీ% వెంకటయ్య.. మరియు పెద్ద మాలగా వంగపల్లి యాదయ్య %ం/శీ% నరసయ్య. చిన్నమాలగా వంగపల్లి అర్జున్ నియమించడం జరిగింది.

## అమ్మ వారి సన్నిధి లో చిన్నారి నైనిక నృత్య ప్రదర్శన....









అమ్మవారిని దర్శించుకున్న భోగాల శ్రీనివాస్ రెడ్డి...

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 03, భద్రాచలం భగవాన్ దాస్ కాలనీ అమ్మ వారు బుధవారం మైసూరసుర వారధిని అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ ప్రంగాణం లో హైదరాబాద్ కి చెందిన పుషకోయిల నైనిక కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించింది. శ్రీ దేవి నవరాత్రుల సందర్భంగా ఆలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయం లో భజనలు నిర్వహించారు. అనంతరం శారద కలెక్షత్ర హైదరాబాద్ భావన పెదప్రోలు ఆధ్వర్యంలో కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజ ధర్మ నాట్య ప్రదర్శన తో అలరించిన చిన్నారి నైనిక ని సన్మానించారు.

దసరా పండుగ రోజున రాజరాజేశ్వరి దేవి అలంకరణలో అమ్మవారు దర్శనం ఇచ్చారు.

మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బోగాల శ్రీనివాస రెడ్డి కుటుంబ సమేతంగా అమ్మ వారిని దర్శించుకున్నారు. అమ్మవారి సన్నిధి ప్రాంగణంలో 108 దీపాలతో ముగ్గులు వేసి అనంతరం జమ్మి చెట్టు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఆ యొక్క కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు కాలనీవాసులు పట్టణవాసులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో భూక్యా రంగా, ముగడ హరినాథ్, ఎస్కే సిరాజ్, ప్రియ,సున్నం భూలక్ష్మి, తెల్లం సునీత,చంటి, కే రామకృష్ణ, శ్రీదేవి, పి రాంబాబు, జ్యోతి, అరుణ, కే. శ్రీను, నిర్మల, రామకృష్ణ, వీరమణి, సాయి కౌశిక్, కుమారి, కైక, కుమారి, నాగేశ్వర రావు, సుదర్శన్, రామాచారి, స్వరూప, సుశీల, లీలావతి, సాయి, ప్రియాంక, రమణమ్మ, క్రిష్ణ ప్రియ,ఉష, వాణి, రమణ, కమల, యశోద, మీనా, గణేష్, మహేష్, సంతోష్,హరికృష్ణ, గోపాల కృష్ణ, లత, రమ్య, జయ, మని, భక్తులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు





## సాయి మందిరంలో పుణ్య తిథి వేడుకలు లక్ష రూపాయలు విరాళం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 03, జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరంలో గురువారం విజయదశమి వేడుకలు ఘనంగా నిర్వహించామని అధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు. శ్రీ షిరిడి సాయిబాబా వారు మహా సమాధి పొందిన రోజు సందర్భంగా విజయదశమి నాడు ఉదయం బాబాకు పాలతో అభిషేకం తదుపరి స్వర్ణ ఆభరణాలు అలంకరించి హారతి పాడారు. పుష్పాలతో బాబా సమాధి అలంకరణ ఏర్పాటు చేశారు. అష్టోత్తర నామార్చన జరిపారు. భద్రాచలం వాస్తవ్యులు దుద్దుకూరి శివకేశవరావు సునీతా దంపతులు విజయదశమి రోజు పూల అలంకరణ కు మరియు అన్న ప్రసాదమునకు లక్ష రూపాయలు విరాళం అందించారు.

మధ్యాహ్నం 1400 మంది బాబా అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అబ్బి నేని శ్రీనివాసరావు కోశాధికారి గొర్ల వెంకటేశ్వర రావు ఉపాధ్యక్షులు టు కొమ్మనపల్లి వెంకటరమణ మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# విజయదశమి సందర్భంగా వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న వాకిటి.



సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 3.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని అరూరు గ్రామంలో.
విజయదశమి సందర్భంగా మండల పరిధిలోని అరూరు గ్రామంలో శ్రీ దుర్గా మాత ఉత్సవ కమిటీ ఏర్పాటు చేసిన దుర్గామాత అమ్మవారికి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 10016 రూపాయల విరాళాన్ని ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా గ్రామంలోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం గ్రామంలోని చావడి వద్ద విజయదశమి సందర్భంగా జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని కంకణ ధార గావించారు. గ్రామ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నరసింహ యాదవ్, కసిరబోయిన లింగయ్య యాదవ్, వెలిమినేటి సురేష్, తాజా మాజీ ఉపసర్పంచ్ సుక్క ముత్యాలు, బండారు చిన్న నరసింహారెడ్డి, కొడితాల కర్ణాకర్, దామెర అంజయ్య, వాకిటి పురుషోత్తం రెడ్డి, వాకిటి దీక్షిత్ రెడ్డి, వేముల ఎట్టయ్య, ఐలపాక స్వామి పోలేపాక చెమ్మయ్య పోలేపాక నరసింహ, నల్ల నవీన్, రెబ్బాస్ నరేష్, జినుకల మల్లేష్ యాదవ్, బుర్ర మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచిగా అవకాశం ఇస్తే ఇంకా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తాను.

పసల జ్యోతి విజయ్ ఆనంద్.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 3.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ పసల జ్యోతి విజయ్ ఆనందు మీడియాతో మాట్లాడుతూ నర్సాయిగూడెం సర్పంచ్ గా అవకాశం ఇవ్వాలని. ప్రజలకు అందుబాటులో ఉండి ఇంకా ప్రజాసేవ చేస్తామని స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ మీడియా ద్వారా కోరినారు.

# రాబోయే స్థానిక ఎలక్షన్ల గురించి బిజెపి పార్టీ ఆఫీసులో మండల సమావేశం.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.ఈరోజు రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని బీజేపీ మండల పార్టీ ఆఫీసులో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్స్ లో అన్ని ఎంపీటీసీ, జడ్పీటీసీ మరియు గ్రామ పంచాయతీ, వార్డ్ నెంబర్స్ గా స్థానాలలో పోటీ చేయాలని కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి గోదా మంగయ్య, అధ్యక్షులు బక్క సత్తిమూర్తి,మాజి అధ్యక్షులు ఆలస్యం వీరప్రసాద్, %ష్ట్ర% కృష్ణా,నాయకులు కోరిపెల్లి శ్రీను, అనగాని రామారావు, చెన్నూరి నాగచారి, షేక్ సిద్దుమియా, కోట సికిందర్,నరసింశెట్టి కృష్ణా య్య, చింతలా తతారావు,సిధార్ధ, హేమంత్, బల్లి పిచ్చరావు, దేశాన్ని గోపాలరావు,శ్రీనివాసరెడ్డి, వేముల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సకినవీడు లో అమ్మమ్మను హత్య చేసిన మనవడు.

- సంఘటన స్థలాన్ని పరిశీలించిన మధిర రూరల్ మధు.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.
ఎర్రుపాలెం మండల పరిధిలోని సకినివీడు గ్రామంలో అమ్మమ్మను మనవడు హత్య చేశాడు. సకినివీడు గ్రామానికి చెందిన శాఖమూరి పద్మ (60) నిద్రిస్తున్న సమయంలో మనవడు శాఖమూరి చీరాల సాయి హతమార్చినట్లు సమాచారం.
సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టిన మధిర రూరల్ సిఐ మధు ఎర్రుపాలెం ఎస్సై రమేష్...
గంజాయి మత్తులో ఈ హత్యకు పాల్పడ్డట్లు గ్రామస్తులు తెలియజేస్తున్నారు..
గ్రామంలో కొందరు యువకులు గంజాయిని విచ్చలవిడిగా సేవిస్తున్నారని ఇటువంటి వారిపై పోలీసులు కఠినమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మేడ్చల్ జిల్లా షామీర్పేట్ చెరువులో దుర్గామాత నిమజ్జనాల నిషేధం.

- హిందూ పండగలు హిందూ దేవుళ్ళు అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంత నిర్లక్షమా?
- వద్దురా నాయన కాంగ్రెస్ పాలన
- హిందూ మనోభావాలతో చెలగాటమాడుతూ హిందూ మనోభావాలను దెబ్బతీస్తున కాంగ్రెస్ పార్టీ డౌన్ డౌన్
- బార్ల వద్ద, వైన్స్ ల వద్ద మద్యం తాగి చనిపోతే బార్లను వైన్సును మూసివేస్తున్నారా ??? లేదుగా



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.ప్రతిరోజు వందల వేల కార్లు, వాహనాలు తిరుగుతున్న రోళ్లపై ఆక్సిడెంట్ జరిగి ఎవరైనా చనిపోతే కార్లను, వాహనాలను రోడ్లపై నడపకుండా సీజ్ చేస్తున్నారా, లేదుగా
కానీ షామీర్పేట్ చెరువులో నీళ్లు ఎక్కువగా ఉన్నాయి అని దుర్గామాత అమ్మవారి నిమజ్జనం చేయవద్దు అనడం ఇది హిందూ మనోభావాలను దెబ్బతీసినట్టే పది రోజులు ఘనంగా పూజలందుకున్న దుర్గామాత నిమజ్జనానికి సరైన ఏర్పాట్లు చేయకపోగా అక్కడ వచ్చిన భక్తుల పై దౌర్జన్యం చేస్తూ ఇక్కడ నిమజ్జనం చేయవద్దు అంటూ ఇక్కడ వాహనాలు ఆపితే,ఆపిన వారిపై కేసులు పెడతామని భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు కరెక్ట్.మీరు జవహర్ నగర్ వాసులు ఇక్కడ మీకు అమ్మవారి నిమజ్జనానికి పర్మిషన్ ఉందా అని అడగడం మనోభావాలను.దెబ్బతీసినట్టే.మేము భారతీయులం తెలంగాణ వాసులం మేడ్చల్ జిల్లా, షామీర్పేట్ మండలం హిందువులం మేము అమ్మవారిని ఎక్కడైనా నిమజ్జనం నిమజ్జనం చేస్తాము అది మా హక్కుపక్క రాష్ట్రంలోని నివాసం వారిని అడిగినట్టు మమ్మల్ని అడగడం సో చనీయం.
వెంటనే అమ్మవారి నిమజ్జనానికి తగిన ఏర్పాట్లు శామీర్పేట్ చెరువులో చేయాలి
రాష్ట్ర అధికార ప్రతినిధి బిజెపి ఓబీసీ మోర్చా అధ్యక్షులు రంగుల శంకర్ నేత డిమాండ్

## దసరా క్రికెట్ పోటీలు.

- యువతను ప్రోత్సహించిన..
- జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్



పెబ్బేరు అక్టోబర్03 (సి కే న్యూస్)మున్సిపాలిటీలోని పదో వార్డులో దసరా పండుగ సందర్భంగా ఎస్ఆర్పిఎల్ యుత్ ఆధ్వర్యంలో సీజన్10 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు.ఈ టోర్నమెంట్ కు వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ మొదటి స్పాన్సర్ గా వ్యవహరించారు. విజేతలకు కప్పుతో పాటు మొదటి నగదు రూ,5వేలు అందజేశారు. ఓజి వారియర్స్ మొదటి బహుమతి గెలుచుకోగా,జికేఎస్ రన్నరప్ గా నిలిచింది. క్రీడల ద్వారా యువతను ప్రోత్సహిస్తున్న అక్కి శ్రీనివాస్ గౌడ్ కు ఎస్ఆర్పిఎస్ యూత్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## జోరుగా సాగిన అమ్మవారి చీరల వేలం పాట.



సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.నాగులవంచ క్వార్టర్స్ లో కోట మైసమ్మ తల్లి దుర్గమ్మ తల్లి ఉత్సవ కమిటీ ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మదగ్గరగత11 రోలుగావిశేషపూజలుఅందుకన్న అఖిలాండకోటిబ్రహ్మాండనాకి,ఆ జగన్మాత అమ్మ దుర్గమ్మ హస్తంలోవున్న 18కేజీలలడ్డూప్రసాద ంనువేలంలోరూ. 9500లకుబట్టుతిరు పతిరావు,కుంకు మభరిణనురూ .5000లకుదు ప్పటిఉదయ్, కుమార్,గంధం గిన్నెనురూ365 0లకుకందరబోయిన నాగరజురోజుకో అవతారంలోధరింపజేసిన అమ్మవారిచీరలుఅంబటిశా ంతయ్య2200లకుబాషెట్టిరూ పశ్రీరూ3400లకు,మేకల అనితరూ. 2700లకు ,దుంపటిఉదయకుమార్2500లకు,జొన్నలగడ్డనాగభషణంరూ. 2500లకు,వేములరామకృ ష్ణ2150లకు,అనగానివెంకన్న2000లకు,బల్లిలోకేష్1900లకు,చిప్పాపవన్కుమార్1750ల కు,భాషెట్టిరూపశ్రీ1600 లకు,కేయంటియూత్,వారు1150లకు,పుచ్చారవికుమార్రూ. 1100లకు కైవసంచేసుకోవడం జరిగింది.కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఒడిశా నైనీ నుంచి తమిళనాడు జెన్ కో కు 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా...

- సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ తో తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు చర్చలు..
- 10 రోజుల్లో పూర్తి కానున్న ఇంధన సరఫరా ఒప్పందం...
- నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబరు 03, సింగరేణి సంస్థ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్కు బొగ్గును సరఫరా చేసేందుకు సర్వం సిద్ధమైంది. ఈ బ్లాక్ నుంచి ఏటా 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు తమిళనాడు జెన్ కో తో సింగరేణి సంస్థ మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం చేసుకోనుంది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో తమిళనాడు పవర్ జనరేషన్ కార్పొరేషన్ ఎండీ శ్రీ ఎం.గోవిందరావు%ొా%. సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ ను కలిసి చర్చలు జరిపారు. తమిళనాడు లోని తుత్తుకూడి జిల్లా ఉడింగిడిలో ఉన్న 1200 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ కోసం ప్రతీ ఏడాది 2.88 మిలియన్ టన్నుల జీ-11 బొగ్గు అవసరముందని తమిళనాడు జెన్ కో ఎండీ శ్రీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. సింగరేణి నుంచి ఈ బొగ్గును సరఫరా చేయాల్సిందిగా కోరారు. దీనిపై సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ స్పందిస్తూ... ఒడిశా లోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమైన నేపథ్యంలో రైలు, జల మార్గంలో సరఫరా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు బొగ్గు సరఫరాకు ఏర్పాట్లు చేయాల్సిందిగా నైనీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదే సమయంలో తమిళనాడు జెన్ కో తో మరో 10 రోజుల్లో ఇంధన సరఫరా ఒప్పందం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాల్సిందిగా బొగ్గు రవాణా, మార్కెటింగ్ శాఖ అధికారులకు స్పష్టం చేశారు. సింగరేణితో తమిళనాడు జెన్ కోకు ఉన్న దీర్ఘ కాలిక బంధాన్ని మరింత బలపరిచేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్, తమిళనాడు జెన్ కో ఎండీ ఎం.గోవిందరావు పేర్కొన్నారు. ఇప్పటికే సింగరేణి ద్వారా తమిళనాడు లోని నార్త్ చెన్నై విద్యుత్ ప్లాంట్కు ప్రతీ ఏడాది 1.75 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరా జరుగుతోంది. తాజాగా ఒడిశాలోని నైనీ ప్రాజెక్టు నుంచి ఏడాదికి 2.88 మిలియన్ టన్నుల బొగ్గు సరఫరాకు అంగీకారం కుదిరింది. ఈ నేపథ్యంలో నైనీ బొగ్గు కు మొదటి వినియోగదారుగా తమిళనాడు నిలవనుండటం విశేషం. ఈ సమావేశం లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, జీఎం ( కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు స్టేట్ జనరల్ సెక్రటరీగా గోవిందు శ్రీనివాసరావు నియామకం ...



అన్నారుగూడెంలో కాపు సంఘం శ్రీనివాసరావుకు ఘన సన్మానం...

తల్లాడ అక్టోబర్ 03, న్యూస్ న్యూస్ ప్రతినిధి విజయ్ ...
తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన బీసీ సంఘ యువ నాయకులు గోవిందు శ్రీనివాసరావు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.
ఆ మేరకు మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్య నియామక పత్రం అందజేశారు. అనంతరం దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన గోవిందు శ్రీనివాసరావుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.మీకు దక్కిన ఈ గౌరవం చాలా ఉన్నతమైనదని,మీకు మన సంఘం అభివృద్ధి చెందేందుకు,సంఘంపై మీకున్న కమిట్మెంట్ కు ఈ గౌరవం దక్కిందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మీరేసే ప్రతి అడుగు సంఘ అభివృద్ధికి దోహదపడేలా ఉండాలని ఆయన సూచించారు .
అనంతరం నూతనంగా ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక కాబడిన గోవిందు శ్రీనివాసరావు మాట్లాడుతూ నాకు ఇచ్చిన ఈ గౌరవం నా సంఘం పట్ల నాకు మరింత పని బాధ్యతను పెంచిందని, ఇది భారం కాదు,బాధ్యత అని ఆయన అభిప్రాయపడ్డారు.నాకు దక్కిన ఈ అవకాశాన్ని మున్నూరు కాపు సంఘాన్ని ఒక ఉన్నతమైన స్థితిలో ఉంచేందుకు,సంఘ సరిహద్దులు మరింత పెంచుతానని నా ప్రతి అడుగు సాధ్యమైనంత మేర సమాజానికి సేవ చేస్తానే తప్ప మరెలాంటి ప్రోలోభాలకు లొంగనని ఈ సందర్భంగా ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు.
అన్నారుగూడెంలో గురువారం రాత్రి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో గోవిందు శ్రీనివాసరావుకు ఈ సందర్భంగా ఘన సన్మానం జరిగింది.ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. అనంతరం మిఠాయిలు పంచారు.ఆయనకు దక్కిన గౌరవాన్ని ప్రతి ఒక్కరూ ఓన్ చేసుకుని అవధులు లేని సంతోషాన్ని,చిన్న పెద్ద తేడా లేకుండా యువతి, యువకులు ఆయనతో కలిసి పంచుకున్నారు.
ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం సీనియర్ సభ్యులు పులి అనంతరామయ్య,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పులి వెంకట నరసయ్య,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోవిందు నరసయ్య,సుంకర రోశయ్య,కోసూరి వేలాద్రి,తోట వెంకటేశ్వరరావు,ఇండ్ల రంగారావు,తోట శ్రీనివాసరావు,గోవిందు మోహన్ రావు,గోవిందు సురేష్,సుంకర వంశీకృష్ణ,సుంకర నాగేశ్వరరావు,సుంకర రాజారావు,తోట శ్రీనివాసరావు,సుంకర శ్రీనివాసరావు,సూదా నరసింహారావు,సూదా సత్యనారాయణ,సూదా సురేష్,కోసూరి నరసింహారావు,రమణ చంద్రశేఖర్,గోవర్ధన్,గోపిశెట్టి శ్రీనివాసరావు,సుంకర వెంకట నరసింహారావు,పిన్ని హరీష్,తోట రాజారావు, కంబాల వెంకటరామయ్య, కోసూరి మురళి,బాలినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గంలోని ఓటర్లకు రుణపడి ఉంటాం.





- అభివృద్ధి అంటే భట్టి-భట్టి అంటే అభివృద్ధి
- రామ కృష్ణాపురం సభ లో మల్లు నందిని విక్రమార్క
- పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ లో కి చేరికలు

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.చింతకాని మండల పరిధిలోని రామ కృష్ణాపురంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్క శుక్రవారం రాత్రి గ్రామంలో పర్యటించారు. గ్రామంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు అనంతరం సభలో తిరపతి గోవిందరావు మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో విజయం కోసం అందరూ సహకరించాలని,ఇదే నా చివరి ఎన్నికలు అని అన్నారు గాదె రామారావు విజయం కోసం ఎంతో కష్టపడి పనిచేయాలి అని కోరారు.మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలోని ప్రజలకు రుణపడి ఉంటామని తెలిపారు.ఓటు వేసి భట్టి విక్రమార్కను తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,విద్యుత్ శాఖమంత్రి చేశారు అంటే మీ అందరి మద్దతు తో మీ అందరి కోసం పని చేసే అవకాశం లభించింది అని అన్నారు అభివృద్ధి అంటే భట్టి విక్రమార్క-భట్టి విక్రమార్క అంటే అభివృద్ధి అని తెలిపారు.మండలంలోవచ్చే ఎన్నికల్లో కొత్త,పాత నాయకులు అంటూ ఏమీ లేకుండా అందరూ కలిసి పని చేయాలని గాదె రామారావు గెలుపు కోసం కృషి చేయాలి అని కోరారు ,మీ మండలంలో,గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికలలో విజయం సాధించాలని కోరారు.మీ మీ గ్రామంలో అభివృద్ధి కి కలిసి అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.అనంతరం రామ కృష్ణ పురం గ్రామంలో అరవై కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు,వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి మల్లు నందిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చింతకాని,ముదిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు,ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ ఉప అధ్యక్షులు మదుపల్లి భాస్కర్ గౌడ్,కన్నెబోయిన గోపి,బందెల నాగార్జున,మాజీ సర్పంచ్ తిరపతి గోవిందరావు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కిలారు మనోహర్, కూరపాటి కిషోర్ ఆత్మ కమిటీ సభ్యులు కొప్పుల గోవిందరావు,సట్టు వెంకటేశ్వర్లు,తోటకూరా ప్రగతి,గాదె రామారావు,తిరుపతి యదయ్య,కోపూరి పూర్ణయ్య,పెంట్యాల పుల్లయ్య,నెల్లూరి కోటి,తూము కోటేశ్వర్రావు,తూము అంజయ్య,కంచుమర్తి రామకృష్ణ,షేక్ ఖాసీం,పాషా,వనం చిన్నప,అబ్దుల్ మజీద్ మరియు తదితరులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు .

## చంద్రబాబు దళిత ద్రోహి

సి కె న్యూస్ చింతకాని ప్రతినిధి.ముఖ్యమంత్రి చంద్రబాబు దళిత ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారని, అంబేద్కర్ భావజాలంపై టీడీపీ ఆది నుంచి విషం చిమ్ముతోందని వైయస్ఆర్సీపీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మూరి కనకారావు మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు పాలనలో నిత్యం దళితులపై దాష్టీకాలు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు అపచారాలు జరుగుతూనే ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిలో భాగంగానే సీఎం ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లాలోని వెదురుకుప్పం మండలం దేవళంపేటలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి టీడీపీ మూకలు నిప్పు పెట్టాయని అన్నారు. ఈ ఘటనకు కారకుడైన టీడీపీ నేత సతీష్నాయుడిని తక్షణం అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...
గతంలో చిత్తూరు జిల్లా వెదురుకుప్పం మండలం దేవళంపేట ప్రధాన కూడలిలో అంబేద్కర్ విగ్రహాన్ని పెట్టకూడదని టీడీపీ నేత సతీష్ నాయుడు అడ్డుకున్నాడు. అయినా స్థానికంగా ఉన్న దళితులు ధైర్యంగా ముందుకు వచ్చి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నారు. దీనిని ఓర్వలేక సతీష్ నాయుడు, అతడి అనుచరులే అర్థరాత్రి సమయంలో ఈ విగ్రహానికి నిప్పు పెట్టారు. చంద్రబాబు ప్రభుత్వం ఏర్పడిన తరువాత దళితులపై జరుగుతున్న దాడులు, దాష్టీకాల కొనసాగింపులో భాగంగానే ఈ సెంటర్లో అంబేద్కర్ విగ్రహాన్ని దగ్ధం చేశారు. గతంలో చంద్రబాబు సీఎంగా ఉండి 'దళితులుగా పుట్టాలని ఎవరైనా అనుకుంటారా' అంటూ దళితులను కించపరిచేలా మాట్లాడారు. దేశమంతా దసరా ఉత్సవాల్లో అమ్మవారికి పూజలు చేస్తుంటే, వెదురుకుప్పం మండలంలో దళితుల ఆత్మగౌరవాన్ని సమూలంగా పెకిలించి వేసే కార్యక్రమాలకు పచ్చమూకలు శ్రీకారం చుట్టాయి. మొదటి నుంచి చంద్రబాబు దళిత వ్యతిరేకే. 2014-19 చంద్రబాబు హయాంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125వ జయంతి సందర్భంగా రాజధాని ప్రాంతంలో 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానంటూ శంకుస్థాపన చేసి మోసం చేసిన సంగతి ప్రజలందరికీ తెలుసు. ఇందుకోసం కేటాయించిన నిధులను కూడా ఇతర అవసరాలకు మళ్ళించారు. దళిత ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని విజయవాడ నడిబొడ్డున దాదాపు రూ.2వేల కోట్ల విలువైన స్థలంలో సుమారు రూ.450 కోట్లు పెట్టి ముఖ్యమంత్రిగా వైయస్ జగన్ గారు నిర్మించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్ర రాజధాని నడిబొడ్డున ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని చూసి తట్టుకోలేక, ఆ విగ్రహం ఏర్పాటు చేసిన స్మృతివనంలో లైటింగ్ను కూడా తీసేసిన ఘనుడు. ఆ స్మృతివనంలో పనిచేస్తున్న కూలీలకు తొమ్మిది నెలలుగా జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్నారు. ఈ రోజు ఆ కార్మికులు ఆందోళనకు దిగారు.

### కూటమి సర్కార్ దారుణాలపై దళిత సంఘాలు స్పందించాలి

పర్చూరు నియోజకవర్గం మార్టూరు మండలం దేగరమూడి గ్రామంలో దళిత యువకులు జగనన్న కాలనీ వద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకునేందుకు సిద్దమవుతున్న తరుణంలో, టీడీపీ నేతలు వారిని పోలీస్ స్టేషన్లో పెట్టించారు. పోలీసులు వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించి, దారుణంగా హింసించారు. అంబేద్కర్ భావజాలం అంటేనే చంద్రబాబుకు ఎటువంటి గౌరవం లేదు. అణగారిన వర్గాలకు ఆత్మగౌరవాన్ని ఇచ్చిన అంబేద్కర్ పట్ల ఆయనకు ఉన్న వ్యతిరేకత కారణంగానే టీడీపీ వర్గాలు ఆయన విగ్రహాలకు అపచారం చేస్తున్నాయి. ఈ రాష్ట్రంలో దళితులు బతికే పరిస్థితి లేకుండా చేస్తున్నారు. ఇదే పంథాను కొనసాగిస్తే చంద్రబాబు సర్కార్పై దళితులు తిరగబడతారు. దళితులు సాగు చేసుకుంటున్న భూములను టీడీపీ నేతలు లాక్కుంటున్నారు. చిత్తూరు జిల్లాలో దళితులకు చెందిన మామిడితోటలను గుంజుకుంటున్న ఉదంతాలు కనిపిస్తూనే ఉన్నాయి. బల్లికురవ మండలంలో దళితులు సాగుచేసుకుంటున్న భూములను టీడీపీ నేత బెదిరించి, లాక్కుంటే చింతల శ్రీను అనే దళిత రైతు పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. చంద్రబాబు దళిత ద్రోహి అనేందుకు ఇంతకన్నా ఇంకా ఏం కావాలి? కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పిఠాపురం నియోజవర్గంలో దళితులను గ్రామ బహిష్కరణ చేశారు. కందుకూరు నియెజకవర్గం దప్పళంపల్లి, అన్నమయ జిల్లా రాజంపేటలో దళితులను బహిష్కరించిన ఘటనలను ప్రజలు మరిచిపోలేదు. ఈ ప్రభుత్వంలో దళితులపై జరుగుతున్న దాష్టీకాలపై దళితసంఘాలు స్పందించాలి.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# కోతలేకుండానే ప్రోస్టేట్‌కు పరిష్కారం

శస్త్రచికిత్సతో పనిలేకుండా, అనస్థీషియా ఇవ్వకుండా చర్మం మీద చిన్న రంధ్రంతోనే ప్రోస్టేట్ ఉబ్బుకు చికిత్స చేస్తే? ప్రోస్టేట్ గ్రంథిని అసలు ముట్టుకోకుండా, చుట్టుపక్కల భాగాలను తాకకుండా, రక్తస్రావమేదీ లేకుండానే సమస్యను తగ్గిస్తే? అదీ ఒకట్రెండు గంటల్లోనే చికిత్స పూర్తయితే? ప్రోస్టేటిక్ ఆర్టరీ ఎంబోలైజేషన్ (పీఏఈ) ప్రక్రియ ఇలాంటి సౌకర్యమే కలిగిస్తోంది. మూత్ర విసర్జన చిక్కులతో చికాకు పెట్టే ప్రోస్టేట్ గ్రంథి ఉబ్బును మూలంలోనే అరికట్టటం దీని ప్రత్యేకత. పెద్ద సమస్యకు తేలికగా పరిష్కారం చూపుతున్న దీనికి రోజురోజుకీ ప్రాధాన్యం పెరుగుతోంది.

ప్రోస్టేట్ గ్రంథి మగవారికే ప్రత్యేకం. అందుకే దీన్ని పౌరుష గ్రంథి, అస్థీల గ్రంథి అనీ పిలుస్తుంటారు. ఇది మూత్రాశయం కింద చిన్న నిమ్మకాయ సైజులో మూత్రమార్గం చుట్టూరా కరచుకొని ఉంటుంది. వృషణాల్లో తయారయ్యే శుక్ర కణాలు ప్రోస్టేట్ గ్రంథిలో తయారయ్యే స్రావాలతో కలిసే వీర్యం రూపంలో బయటకు వస్తాయి. అయితే వయసు మీద పడుతున్నకొద్దీ.. ముఖ్యంగా మధ్యవయసు దాటాక లైంగిక హార్మోన్ల సమతుల్యత దెబ్బతినటం వల్ల గ్రంథి సైజు పెద్దగా అవుతూ వస్తుంటుంది. ఇది వయసుతో పాటు తలెత్తే మామూలు మార్పే గానీ క్యాన్సర్‌తో ఎలాంటి సంబంధమూ లేదు. కాబట్టే దీన్ని బినైన్ ప్రోస్టాటిక్ హైపర్‌ప్లేసియా (బీపీహెచ్) అంటారు. చాలామంది మగవారు జీవితంలో ఎప్పుడో అప్పుడు దీన్ని ఎదుర్కొనేవారేనన్నా అతిశయోక్తి కాదు. యాభై ఏళ్లు దాటిన ప్రతి ముగ్గురిలో ఇద్దరు ప్రోస్టేట్ ఉబ్బు బారినపడటం గమనిస్తుంటాం. మధుమేహం, ఊబకాయం వంటివీ దీన్ని ప్రేరేపించొచ్చు. కొందరికి జన్యు స్వభావం రీత్యా మధ్యవయసులోనూ రావొచ్చు.

### ఇలా చేస్తారు

శరీరంలో ఏ భాగం సజీవంగా ఉండాలన్నా, వృద్ధి చెందాలన్నా రక్తం కావాలి. మరి రక్తం అందకుండా చేస్తే? కణజాలం చచ్చుబడుతుంది కదా. ప్రోస్టేటిక్ ఆర్టరీ ఎంబోలైజేషన్‌లోని కిటుకు ఇదే. గుండెకు యాంజియోగ్రఫీ చేసినట్టుగా, రక్తనాళం ద్వారా గొట్టాన్ని పంపించి చికిత్స చేయటం దీని ప్రత్యేకత. ఇందులో గజ్జల వద్ద గానీ మణికట్టు వద్ద గానీ చిన్న రంధ్రం చేసి, సన్నటి గొట్టాన్ని రక్తనాళంలోకి జొప్పిస్తారు. ఇది ఇమేజ్ గైడెడ్ ప్రక్రియ. అంటే లోపలికి వర్ణద్రవ్యాన్ని ఎక్కించి, ఫ్లోరోస్కోపీతో చూస్తూ చేస్తారన్నమాట. ముందు ప్రోస్టేట్ గ్రంథికి రక్తాన్ని సరఫరా చేసే నాళాన్ని గుర్తిస్తారు. తర్వాత అతి సూక్ష్మంగా, మైక్రాన్ల సైజులో ఉండే పూసలను (ఎంబోస్ఫేర్స్) నాళంలోకి జొప్పిస్తారు. అవి అక్కడే స్థిరపడి, కుదురుకుంటాయి. దీంతో రక్తనాళం మూసుకుపోయి, రక్త ప్రవాహం నిలిచిపోతుంది. ఫలితంగా ప్రోస్టేట్ గ్రంథి సైజు తగ్గుతుంది. మెత్తబడుతుంది కూడా. అందువల్ల మూత్రమార్గం మీద ఒత్తిడి తగ్గి, విసర్జన సాఫీగా అవుతుంది. ఇబ్బందులు తొలగిపోతాయి.

### చికిత్స అనంతరం

కొద్దిరోజుల్లోనే రోజువారీ పనులు చేసుకోవచ్చు. ఓ వారం నుంచి పది రోజుల వరకు మూత్రం పోస్తున్నప్పుడు మంట, కొద్దిగా అసౌకర్యం, మూత్రం ఎక్కువసార్లు రావటం, గ్రంథి కణజాలం చచ్చుబడుతూ రావటం వల్ల స్వల్పంగా రక్తం పడటం వంటివి ఉండొచ్చు. అంతకుమించి పెద్దగా ఇబ్బందులేమీ ఉండవు.

రెండు, మూడు వారాల్లోనే ఫలితం కనిపించటం మొదలవుతుంది. అయితే కణజాలం చనిపోయి, గ్రంథి సైజు పూర్తిగా తగ్గటానికి మూడు నెలలు పట్టొచ్చు. అప్పటివరకూ ప్రోస్టేట్ ఉబ్బుకు వాడుతున్న మందులు కొనసాగించాల్సి ఉంటుంది.

చికిత్స తీసుకున్నాక పదేళ్లలోపు 20-25% మందికి తిరిగి గ్రంథి పెద్దగా అవ్వచ్చు. వీరికి రెండోసారి చికిత్స అవసరమవుతుంది.

### చికాకు పెట్టే లక్షణాలు

ప్రోస్టేట్ గ్రంథి ఉబ్బుతున్నకొద్దీ మూత్రమార్గాన్ని నొక్కటం మొదలెడుతుంది. ఇది మూత్ర విసర్జనలో ఇబ్బందులు కలగజేస్తుంది.

పోయటం ఆరంభించినప్పుడు వెంటనే మూత్రం రాకపోవటం

ధార సన్నబడటం, వేగం మందగించటం

మూత్రం పోయటానికి ముక్కాల్సి రావటం

లోపల మూత్రం ఇంకా మిగిలి ఉందని, పూర్తిగా ఖాళీ కాలేదని అనిపించకపోవటం

మూత్రాన్ని ఆపలేకపోవటం. వస్తున్నట్టు అనిపించిన వెంటనే బాత్రూమ్‌కు పరుగెత్తాల్సి రావటం

ఎక్కువ సార్లు మూత్రం రావటం. విసర్జన అనంతరం మూత్రం చుక్కలుగా పడటం

మూత్రం పోయటానికి రాత్రిపూట ఎక్కువసార్లు నిద్ర లేవటం

కొన్నిసార్లు మంట, నొప్పి కూడా ఉండొచ్చు.

### ముదిరితే ప్రమాదం

చికిత్స చేయించుకోవటానికి భయపడి కొందరు ప్రోస్టేట్ ఉబ్బును నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇది ప్రమాదకరం. విసర్జన సాఫీగా కాకపోయినా, లోపల మూత్రం మిగులుతున్నా మూత్రాశయం మీద ఒత్తిడి పడి, దెబ్బతినొచ్చు. కొందరికి పూర్తిగా మూత్రం ఆగిపోవచ్చు కూడా. మరీ తీవ్రమైతే కిడ్నీలూ దెబ్బతినే అవకాశముంది.

### మందులు, శస్త్రచికిత్సలున్నాయి గానీ

ప్రోస్టేట్ ఉబ్బినా అందరికీ చికిత్స అవసరముండకపోవచ్చు. లక్షణాలు ఇబ్బంది పెడుతుంటే మాత్రం నిర్లక్ష్యం చేయొద్దు. వీరికి సాధారణంగా ఆల్ఫా బ్లాకర్లు ఇస్తుంటారు. ఇవి గ్రంథిలోని మృదు కణజాలాన్ని వదులుగా చేస్తాయి. కొందరికి 5 అల్ఫా రిడక్టేస్ ఇన్‌హిబాటర్స్ రకం మందులిస్తారు. ఇవి యాక్టివ్ టెస్టోస్టిరాన్ హార్మోన్ మోతాదులను తగ్గించటం ద్వారా సైజు పెరగకుండా చూస్తాయి. అయితే హార్మోన్ మందుల వాడకంపై భిన్నాభిప్రాయాలున్నాయి. కొందరికి మూడ్ మారటం, లైంగికాసక్తి తగ్గటం వంటి దుష్ప్రభావాలు ఉండొచ్చు.

మాత్రలతో ఫలితం కనిపించనివారికి ట్రాన్స్‌యురెత్రల్ రిసెక్షన్ ఆఫ్ ప్రోస్టేట్ (టీయూఆర్‌పీ), లేజర్ అబ్లేషన్, ట్రాన్స్‌యురెత్రల్ వాటర్ వేపర్ థెరపీ (రెజమ్), యూరో లిఫ్ట్ వంటి శస్త్రచికిత్స పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. అయితే ఇవన్నీ మూత్రమార్గం లోపలి నుంచి గొట్టాన్ని పంపించి, చేసేవే. ఇవి కొన్నిసార్లు అసౌకర్యంగా అనిపించొచ్చు. కొన్ని చికిత్సల్లో గ్రంథిని మొత్తంగా గానీ కొంత భాగాన్ని గానీ కత్తిరించి, తొలగిస్తారు. వీళ్లు కోలుకోవటానికి ఎక్కువ సమయం పట్టొచ్చు. కొందరికి సర్జరీ అనంతరం మూత్రమార్గంలో ఎక్కువరోజులు పైపు పెట్టుకోవాల్సి రావొచ్చు. ఇలాంటి దుష్ప్రభావాలను తగ్గించటానికే ప్రత్యామ్నాయ చికిత్సల కోసం అన్వేషిస్తున్నారు. ఇక్కడే ప్రోస్టేటిక్ ఆర్టరీ ఎంబోలైజేషన్ ప్రక్రియ ఆదుకుంటోంది. ఇది శాస్త్రీయంగా నిరూపితమైన ప్రక్రియ. అమెరికా ఎఫ్‌డీఏ వంటి అంతర్జాతీయ సంస్థలెన్నో దీనికి అనుమతించాయి.

### కొన్ని పరీక్షలు

పీఏఈ చికిత్సకు ముందు అది వయసుతో పాటు వచ్చిన మార్పా? క్యాన్సరా? ఇతరత్రా సమస్యలేవైనా ఉన్నాయా? అనేది తెలుసుకోవటం ముఖ్యం. అందువల్ల కొన్ని పరీక్షలు అవసరమవుతాయి. ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ (పీఎస్ఏ): ఇది నార్మల్‌గా ఉంటే వయసుతో పాటు వచ్చిన ఉబ్బుగా భావిస్తారు. ఎక్కువుంటే క్యాన్సర్ ఉండే అవకాశముంది. అప్పుడు బయాప్సీ వంటి ఇతర పరీక్షలు చేయాల్సి ఉంటుంది.

గ్రంథి తీరుతెన్నులను తెలిపే అల్ట్రాసౌండ్, మూత్ర ప్రవాహాన్ని సూచించే యూరోఫ్లోమెట్రీ పరీక్షలూ చేస్తారు.

### ప్రయోజనాలు ఎన్నెన్నో..

చిన్న రంధ్రంతోనే: పీఏఈలో ప్రోస్టేట్ గ్రంథికి కోత పెట్టాల్సిన అవసరముండదు. చర్మం మీద చిన్న రంధ్రం గుండానే చేస్తారు.

గొట్టం వేయరు: ఇతర ప్రోస్టేట్ శస్త్రచికిత్సల మాదిరిగా ఇందులో మూత్రమార్గం గుండా గొట్టం వేయాల్సిన పనుండదు. అందువల్ల సౌకర్యంగా ఉంటుంది.

శృంగార జీవితం హాయిగా: కొన్ని ఇతర శస్త్రచికిత్సల మాదిరిగా ఇందులో స్తంభనలోపం, వీర్యం వెనక్కి వెళ్లటం వంటి దుష్ప్రభావాలు ఉండవు. శృంగార జీవితం హాయిగా సాగుతుంది.

త్వరగా కోలుకోవటం: అనస్థీషియా ఇవ్వకపోవటం, రక్తస్రావం లేకపోవటం వల్ల త్వరగా కోలుకుంటారు. ఒకట్రెండు గంటల్లోనే చికిత్స పూర్తవుతుంది. అదే రోజు ఆసుపత్రి నుంచి ఇంటికి వెళ్లిపోవచ్చు.

పెద్ద గ్రంథులకు ఉపయుక్తం: ఇతర ప్రక్రియల్లో గ్రంథి పెద్దగా ఉంటే చికిత్స కష్టమవుతుంది. కానీ గ్రంథి ఎంత పెద్దగా ఉన్నా పీఏఈ చేయొచ్చు. గ్రంథి బరువు 40 గ్రాముల కన్నా ఎక్కువగా ఉన్నవారికిది బాగా ఉపయోగపడుతుంది.

సర్జరీ వీలుకానప్పుడూ: సర్జరీలు సాధ్యం కానివారికి, సర్జరీ ఇష్టం లేనివారికి, మత్తుమందు తట్టుకోలేనివారికి ఇది మంచి అవకాశం. ఆ భాగంలోనే మత్తు కలిగేలా చేస్తారు కాబట్టి 75, 80 ఏళ్లు పైబడ్డవారికీ చేయొచ్చు.

ఇలాంటి ప్రయోజనాల మూలంగానే ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడు ప్రోస్టేట్ ఉబ్బుకు ప్రధాన చికిత్సల్లో దీన్ని ఒకటిగా పరిగణిస్తున్నారు. ఇతర దేశాల్లో చాలామంది ఇప్పుడు దీనికే ప్రాధాన్యం ఇస్తున్నారు. జీవితాంతం మందులు వాడుకోవటం కన్నా ఒకట్రెండు గంటల్లోనే ముగిసే పీఏఈకే మొగ్గు చూపుతున్నారు. కాకపోతే అధునాతన 3డీ ఇమేజింగ్ సదుపాయాలున్న క్యాథ్‌ల్యాబ్‌లో, మంచి నిపుణులతో చేయించుకోవాలి. అప్పుడే మెరుగైన ఫలితాలు కనిపిస్తాయి.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు





మనిషి తన మేథస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేథ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

### వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది. క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

### ఔషధ పరిశోధన వేగవంతం

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

**క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు**

**మానవ పరమైన తప్పిదాలకు చెక్**

**వైద్యుల పని సులభతరం**

**దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు**

**రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు**

**వేగంగా నూతన ఔషధాల పరిశోధన**

### టెలీ హెల్త్

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.


### నిర్వహణ సులభతరం

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

### వైద్య విద్య కొత్త పుంతలు

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి. ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.







# రోలెక్స్ దారిలో కట్టప్ప?





ఎలాంటి డైరెక్టర్ కు అయినా ప్రతీ సారీ కొత్త కథలు తీసుకురావాలంటే కష్టమే. అందుకే కథ ఎలా ఉన్నా దాన్ని ఆడియన్స్ కు కనెక్ట్ చేసే విధానం బావుండాలని అంటారు. అయితే ప్రతీసారీ కొత్త కథలు తీసుకురావడం కష్టమైన నేపథ్యంలో కొందరు డైరెక్టర్లు తాము ఆల్రెడీ చెప్పిన కథలోని ఓ పాత్రను తీసుకుని ఆ పాత్ర పై ఓ ప్రత్యేక సినిమా చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు.

**రోలెక్స్ క్యారెక్టర్ పై స్పెషల్ మూవీ**

ఇప్పటికే లోకేష్ కనగరాజ్ కమల్ హాసన్ తో చేసిన విక్రమ్ సినిమాలోని రోలెక్స్ పాత్రపై ఓ స్పెషల్ మూవీని తీయనున్నట్టు అనౌన్స్ చేయగా, ఇప్పుడదే దారిలో మరో సినిమా రాబోతున్నట్టు తెలుస్తోంది. దర్శకధీరుడు రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన బాహుబలి ఫ్రాంచైజ్ సినిమాలు దేశం మొత్తంలో ఎంత పాపులరయ్యాయో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు.

**తెలుగు సినిమా స్థాయిని పెంచిన బాహుబలి**

ఇంకా చెప్పాలంటే తెలుగు సినిమా స్థాయి విపరీతంగా పెరగడానికి మెయిన్ రీజన్ బాహుబలి. ఆ సినిమాలో రాజమౌళి మరియు అతని తండ్రి క్రియేట్ చేసిన మాహిష్మతి సామ్రాజ్యం ఎలాంటి రికార్డులు క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పే పన్లేదు. ఈ సినిమా తర్వాత టాలీవుడ్ ను బాహుబలికి ముందు, బాహుబలి తర్వాత అనేలా ఈ మూవీ ఇంపాక్ట్ చూపించింది.

**బాహుబలి2పై ఆసక్తిని పెంచిన కట్టప్ప పాత్ర**

బాహుబలి మూవీలో ప్రభాస్, రానా, అనుష్క, రమ్యకృష్ణ పాత్రలతో పాటూ సమాన ఆదరణ లభించిన పాత్ర కట్టప్పది. ఇంకా చెప్పాలంటే బాహుబలి సెకండ్ పార్ట్ పై క్యూరియాసిటీ పెంచడంలో కీలక పాత్ర వహించింది ఆ పాత్రే. అలాంటి పాత్రతో ఇప్పుడు రైటర్ విజయేంద్రప్రసాద్, డైరెక్టర్ రాజమౌళి ఓ సినిమా చేయాలని ప్లాన్ చేస్తున్నారట. మాహిష్మతి కింగ్‌డమ్ లో కట్టప్ప ఎందుకలా నమ్మిన బంటుగా ఉండాల్సి వచ్చింది? అసలు అతను ఎవరు? అతని ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ ఏంటి? అనే వాటి నేపథ్యంలో సినిమా చేయడానికి సన్నాహాలు చేస్తున్నారట. మరి ఈ సినిమాకు రాజమౌళినే దర్శకత్వం వహిస్తారో లేక మరెవరికైనా ఆ బాధ్యతలు అప్పగిస్తారో చూడాలి. ఏదేమైనా ఈ వార్త నిజమైతే మాత్రం ఈ మూవీపై అనౌన్స్‌మెంట్ తోనే భారీ హైప్ రావడం ఖాయం.



# ఆ రెండు పెద్ద సినిమాల ముందు ఓటీటీ పరీక్ష





సోషల్ మీడియా వాడకం విపరీతంగా పెరిగిన నేపథ్యంలో ఓటీటీలు కూడా పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కోవిడ్ కు ముందు టాలీవుడ్ లో పెద్దగా ఓటీటీ కల్చర్ లేదు. కానీ కోవిడ్ తర్వాత ఓటీటీల వాడకం విపరీతంగా పెరిగిపోయింది. థియేటర్లలో చూసిన సినిమాలను సైతం ఓటీటీల్లో మళ్లీ మళ్లీ చూస్తున్నారు ఆడియన్స్. అందుకే వాటికి డిమాండ్ బాగా ఎక్కువైపోయింది.

ఈ నేపథ్యంలో ప్రతీ చిత్ర నిర్మాత రిలీజ్ కు చాలా ముందుగానే తమ సినిమా ఓటీటీ డీల్ ను క్లోజ్ చేసుకుంటున్నారు. కొన్ని సినిమాలైతే కనీసం షూటింగ్ కూడా పూర్తవకుండానే ఓటీటీ డీల్స్ ను పూర్తి చేసుకుంటున్నాయి. ఇలా చేయడం వల్ల నిర్మాతలకు డిజిటల్ రైట్స్ రూపంలోనే తాము పెట్టిన బడ్జెట్ లో చాలా వరకు తిరిగి పొందే అవకాశం లభిస్తుంది.

**ఇంకా పూర్తవని ఓటీటీ డీల్**

ఇదిలా ఉంటే ప్రస్తుతం టాలీవుడ్ లోని రెండు భారీ సినిమాలకు సంబంధించిన ఓటీటీ డీల్ ఇంకా పూర్తి అవకపోవడం అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. ఆ సినిమాలు మరేవో కావు. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, మారుతి కాంబినేషన్ లో వస్తోన్న ది రాజా సాబ్ మరియు వశిష్ఠ దర్శకత్వంలో మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో రానున్న విశ్వంభర. ఈ రెండు సినిమాలకు సంబంధించిన ఓటీటీ డీల్స్ ఇంకా పూర్తి కాలేదు. విశ్వంభర సినిమాను నెక్ట్స్ ఇయర్ కు పోస్ట్‌పోన్ చేయడంతో వీఎఫ్ఎక్స్ వర్క్స్ పూర్తయ్యాక ఈ సినిమా డిజిటల్ డీల్ ను క్లోజ్ చేయాలని మేకర్స్ భావిస్తున్నారట. ఇక రాజా సాబ్ విషయానికొస్తే ట్రైలర్ ను రిలీజ్ చేయడానికి ఇది కూడా ఒక రీజన్ అని తెలుస్తోంది. రీసెంట్ గా రిలీజైన రాజా సాబ్ ట్రైలర్ కు మంచి రెస్పాన్స్ రావడంతో పాటూ ట్రైలర్ లోని విజువల్స్ కూడా చాలా గ్రాండ్ గా ఉన్నాయి. ట్రైలర్ రిలీజయ్యాక రాజా సాబ్ పై అంచనాలు మరింత పెరిగాయి. అంచనాలు పెరగడంతో వీలైనంత త్వరగా ఈ మూవీకి సంబంధించిన ఓటీటీ డీల్ ను క్లోజ్ చేయాలని నిర్మాతలు భావిస్తున్నారట. మరి ఈ రెండు సినిమాలూ ఓటీటీ డీల్స్ తో ఎలాంటి రికార్డులు సృష్టిస్తాయో చూడాలి.